ఫైర్ సేఫ్టీ లేకుంటే సీజ్..

-వ్యాపార సంస్థలపై కొరడా ఝుళిపిస్తున్న హైడ్రా
-జిహెచ్ఎంసి, ఫైర్, కరెంట్ సిబ్బందితో కలిసి తనిఖీలు
-జూబ్లీహిల్స్‌లో నీరూస్‌షోరూం సీజ్...
-నాంపల్లిలో ఫర్నిచర్ దుకాణానికి తాళం
-ఎన్‌వోసి లేకుంటే "ఫైర్ అన్ సేఫ్ షాప్"గా బోర్డు

వస్త్రదుకాణంలో గోదాంను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త: నగరంలో షాపులతో పాటు వాణిజ్య సముదాయాల్లో హైడ్రా తనిఖీలు ముమ్మరం చేసింది. ఫైర్, జీహెచ్ ఎంసీ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులతో కలిసి నగరతమంతా ముమ్మరంగా తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 36లో ఉన్న నీరూస్ షోరూంను గురువారం తనిఖీ చేశారు. మూడు సెల్లార్లు, నాలుగు అంతస్తులకు తోడు.. పైన అనుమతి లేని రూఫ్ షెడ్డు వేసి నింపేయడాన్ని హైడ్రా కమిషనర్ సీరియస్‌గా పరిగణించారు. రెండు అంతస్తుల్లో అమ్మకాలు, పైన మూడు అంతస్తుల్లో తయారీ, గోదాములా పెద్దమొత్తంలో నిలువలు ఉంచడంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైర్ ఎన్వోసీ లేకుండా షాపులను నిర్వహిస్తున్నట్టు నిర్ధారించుకున్నారు. ఫైర్ నిబంధనలను పాటించకపోవడమే కాకుండా.. మెంటలను అర్పే పరికరాలు సరిగా లేకపోవడాన్ని గమనించారు. ఇలా ప్రతి విషయంలోనూ ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో సీజ్ చేయాలని హైడ్రా కమిషనర్ ఆదేశించారు. ఫైర్ అన్ సేఫ్ షాపుగా పేర్కంటూ బోర్డులను ఏర్పాటు చేయడమే కాకుండా.. ఫెన్సింగ్ వేస్తున్నారు. అలాగే విద్యుత్ అధికారులు పవర్ సప్లైను బంద్ చేశారు.

నాంపల్లిలోని ఫర్నీచర్ షోరూంకూ తాళం..

నాంపల్లి స్టేషన్ రోడ్డులో గత శనివారం బచ్చాస్ ఫర్నీచర్ షోరూంలో అగ్ని ప్రమాదం సంభవించడం.. ఐదుగురు మృతి చెందిన ఘటన తర్వాత కూడా అదే రోడ్డులో ఉన్న దుకాణ దారులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రంగా పరిగణించారు. నాంపల్లి స్టేషన్ రోడ్డులో రహీమ్, మన్నన్ ఎస్టేట్స్ స్టాండర్డ్ ఫర్నీచర్ దుకాణం ఉన్న భవనం 6 అంతస్తులుండగా.. సెల్లార్‌తో పాటు.. మొత్తం అన్ని అంతస్తుల్లో భారీగా ఫర్నీచర్ నిలువలుంచడం.. మెట్ల మార్గాన్ని కూడా మూసేసిన విధంగా స్టాక్ పెట్టడం పట్ల కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైర్ ఎన్‌వోసీ లేకపోవడంతో పాటు.. 6 అంతస్తుల్లో ఎక్కడా ఫైర్ ఎక్స్టింగ్విషర్లు కనిపించకపోవడాన్ని సీరియస్‌గా పరిగణించారు. 6 అంతస్తులు తనిఖీ చేసి.. ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఎక్కడా కానరాకపోవడంతో సీజ్ చేయాలని ఆదేశించారు. ఆ భవనంలో వ్యాపార లావాదేవీలు జరగకుండా నిలిపేశారు.

7207923085 నంబరుకు ఫిర్యాదు చేయండి : రంగనాథ్

ఫైర్ నిబంధనలు ఉల్లంఘించినట్టు ఎవరైనా గమనిస్తే.. హైడ్రా కంట్రోల్ రూమ్ 9000113667 నంబరుతో పాటు.. నేరుగా తన నంబరు 720 7923085 కు సమాచారం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రజలను కోరారు. షాపులను గోదాములగా మార్చేసి వారి వ్యాపార వస్తువులను అందులోనే నిలువలుంచడం, సెల్లార్లలో భారీ మొత్తంలో అగ్ని ప్రమాదానికి కారణమైన వస్తువులు పెట్టినట్లయితే సంబంధిత షాపు, వ్యాపార సముదాయాల వివరాలతో పాటు.. ఏ ప్రాంతంలో ఉన్నదీ స్పష్టంగా పేర్కంటూ వాట్సాప్ ద్వారా, ఫొటోలు, వీడియోలు పంపాలని సూచించారు. హైడ్రా కమిషనర్ పేరిట ఉన్న ఎక్స్ (ట్విట్టర్)లోనూ ఫిర్యాదు చేయాలని సూచించారు.





బేగంపేట్ విమానాశ్రయంలో రెండవ రోజు కొనసాగిన వింగ్స్ ఇండియా ఎయిర్ షో

గ్రేటర్‌లో పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభం

-పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు
-మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ
-బతుకమ్మకుంటకు వి.హనుమంతరావు పేరు ,బైరామల్‌గూడ ఫ్లైఓవర్‌కు వంగామధుసూధన్‌రెడ్డి పేరు పెట్టేందుకు సిఫార్సు
-జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ 21ఎజెండా, 23 సప్లిమెంటరీ, 6టేబుల్ ఐటెంలకు ఆమోదం

స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ గద్వాల్ విజలక్ష్మీ, కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

హైదరాబాద్, జనవరి 29,ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పూర్తి అయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని అందులో స్థానిక కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని..పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలనిమేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. గురువారం మేయర్ అధ్యక్షతన 11వ సాధారణ స్టాండింగ్ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో జరిగింది.ఈకమిటీ సమావేశంలో 21 ఎజెండా అంశాలు, 23 సప్లిమెంటరీ ఎజెండా అంశాలకు కమిటీ ఆమోదం తెలిపింది.టేబుల్ ఐటమ్ లుగా మొత్తం 8 అంశాలను ప్రవేశ పెట్టగా వీటిలో 6 అంశాలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది .రెండు అంశాలను కౌన్సిల్ ఆమోదానికి సిఫార్సు చేసింది.ముఖ్యంగా బతుకమ్మకుంట పార్కుకు వి. హనుమంతరావు బతుకమ్మ కుంట"గా పేరు పెట్టడం, సనత్‌నగర్ ఫతేనగర్ ప్రాంతాల్లో స్టార్మ్ వాటర్ డ్రెయినేజ్ సీవరేజ్ నెట్‌వర్క్ పనులకు పరిపాలనా అనుమతి, పటేల్ నగర్ ఎస్‌టిపి నుంచి డిమార్ట్ వరకు 36 మీ. వెడల్పు రోడ్ అభివృద్ధి పనులకు అనుమతి, నగరవ్యాప్తంగా ఎటిఎస్సీ ట్రాఫిక్ సిగ్నల్ సిస్టమ్ నిర్వహణ కాంట్రాక్ట్ పొడిగింపు, 8 మంది డ్రాఫ్ట్‌స్మన్ గ్రేడ్-IIIలను టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లుగా ప్రమోషన్, బేగం బజార్ ఫిష్ మార్కెట్‌లో దుకాణాలను లీజు ప్రాతిపదికన కేటాయింపులో రోస్టర్ మినహాయింపు, కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అండ్ స్విమ్మింగ్ పూల్ లో స్పోర్ట్స్ ఈవెంట్స్ నిర్వహణకు గానూ యూజర్ ఫీజు నిర్ణయం - అనుమతి - కోరడమైనది.జిహెచ్ఎంసి జిఐఎస్ ప్లాట్‌ఫాం డెవలపెంట్, డిజైన్, నిర్వహణకుక్యూఆర్ కోడ్ ఆధారిత మొబైల్ యాప్ అభివృద్ధికి గానూ 3 సంవత్సరాల ఫర్ ఫ్లోటింగ్ ఆర్ఎఫ్‌పిఅనుమతి 31-12-2025 వరకు జిహెచ్ఎంసి ఆదాయ-వ్యయ నివేదిక - వివరించేందుకు అనుమతి, ఎల్బీనగర్ జోన్‌లో హయత్ నగర్ సర్కిల్ ఆఫీస్ భవనం నిర్మాణంకు పరిపాలనా అనుమతి,గోల్కొండ జోన్ లీజు భూముల అద్దె పునర్నిర్ణయం 5 మంది హెల్త్ అసిస్టెంట్లను సానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోషన్ , శేరి లింగంపల్లి మోడల్ రైతు బజార్ లో బ్యాలెన్స్ ఉన్న స్టాళ్ల కేటాయింపు,తార్నాక లోని మోడల్ మార్కెట్ భవనాన్ని లైట్‌హౌస్ ఫౌండేషన్‌కు నిరుద్యోగ యువత శిక్షణల కోసం అప్పగింతఇలా మొత్తం 21 ఎజెండా అంశాలు, 23 సప్లిమెంటరీ ఎజెండా అంశాలకు కమిటీ ఆమోదం తెలిపింది

6టేబుల్ ఐటెంలకు ఆమోదం..

ఈమీటింగ్‌లో టేబుల్ ఐటమ్‌లుగా మొత్తం 8 అంశాలను ప్రవేశ పెట్టగా వీటిలో6 అంశాలకు స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపింది. రెండు అంశాలను కౌన్సిల్ ఆమోదానికి సిఫార్సు చేసింది. అందులో ముఖ్యంగా భారతరత్న, దేశ పూర్వ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి గారి విగ్రహాన్ని బర్కత్‌పురా జంక్షన్‌లో ఏర్పాటు చేయుటకు స్టాండింగ్ కమిటీ పరిశీలన,నిర్ణయం కోరుతూ ప్రతిపాదన, కౌన్సిల్ ఆమోదం కొరకు సిఫార్సు. .అలాగే ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని బైరమల్‌గూడ ఫ్లైఓవర్ సమీప రోడ్డుకు స్వర్గీయ వంగా మధుసూదన్ రెడ్డి పేరు పెట్టేందుకు అనుమతి కోరుతూ ప్రతిపాదన,కౌన్సిల్ ఆమోదం కొరకు సిఫార్సు చేసింది.కార్యక్రమంలో కమిషనర్ ఆర్.వి.కర్ణన్ స్టాండింగ్ కమిటీసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నిశ్చింతగా ఉండండి

-అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి: సిపి సజ్జనార్

హైదరాబాద్, జనవరి 29 ప్రభాతవార్త బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇలాంటివి నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు."దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయకండి. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండి. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యత అని పేర్కొన్నారు.

కెసిఆర్‌కు నోటీసులపై ఒయూలో నిరసన

ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట సీఎం దిష్టి బొమ్మ దగ్ధ చేస్తున్న బీఆర్ఎస్వీ నేతలు

తార్నాక, జనవరి 29 ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్సిటీలో గురువారం సాయంత్రం ఉద్రిక్త చోటుచేసుకుంది. మాజీ సీఎం కేసీఆర్ కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సీట్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతి రేకిస్తూ ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీఆర్ఎస్వి నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పోలీసులు బీఆర్ఎస్వి నాయకులను అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. కెసిఆర్ కు నోటీసులు అందించి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ నాటకం చేస్తుందని విద్యార్థులు తీవ్రంగా విమర్శించారు. పాలన పూర్తిగా విఫలమై ప్రజల దృష్టి మళ్లించేందుకు అక్రమ కేసులు నోటీసులతో డ్రామా చేస్తుందని విద్యార్థులు మండిపడ్డారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతోనే రేవంత్ రెడ్డి కుతంత్రాలకు కొనసాగిస్తుందన్నారు. దీనిని తాము వీప్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ సంఘటనలో పలువురి బీఆర్ఎస్వీ నేతలను ఒ.యూ పోలీసులు స్టేషన్‌కు తరలించారు. నేతలు చటారి దశరత్, జంగయ్య, కడాని స్వామితో పాటు మరో పది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో సువాసినీ పూజ

.శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో సువాసిని పూజలో పాల్గొన్న భక్తులు.

బేగంపేట జనవరి 29,ప్రభాతవార్త

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో మొదటి రోజు కుంకుమార్చన ఎంతో వైభవంగా ప్రారంభం కాగా గురువారం సువాసినీ పూజ జరిగింది.ఈ సందర్భంగా పూజలో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు.ఈ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ ఓ గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.పూజలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు .పూజలలో పాల్గొన్న భక్తులకు తీర్థ,ప్రసాదాల వితరణ చేసారు.

కదలలేని స్థితిలో అక్కతమ్ముడు మృతి

ఇంట్లో మృతి చెంది ఉన్న అక్కా తమ్ముడు సర్వార్ బేగం,షకీల్

చార్మినార్,జనవరి 29 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో వృద్ధాప్యంతో కదలిలేని స్థితిలో అక్కతమ్ముడు మృతి చెందిన సంఘటన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ సంఘటన స్థానిక ప్రజలను కలవర పరిచింది.మీర్‌చౌక్ ఏసిపి శ్యామ్ సుందర్ కథనం ప్రకారం.....కాలీకబర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో గత నలభై సంవత్సరాలు నుంచి సర్వార్ బేగం (85),షకీల్ (80)నివాసం ఉంటున్నారు. అక్క,తమ్ముడు ఇద్దరికి వివాహం కాలేదు.వీరికి కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరూ లేకపోవటంతో ఇద్దరు మాత్రమే ఉంటున్నారు.కాగా వృద్ధాప్యం కారణంగా అక్క,తమ్ముడు కదలి లేని స్థితిలో ఉన్నారు.వీరు ఉంటున్న ఇంటి నుంచి దుర్వాసన రావటంతో స్థానికులు గురువారం పోలీసులకు సమాచారాన్ని అందించారు.సంఘనట స్థలానికి చేరుకున్న మీర్‌చౌక్ పోలీసులు తలుపుకు లోపల నుంచి గడియ పెట్టి ఉండటంతో తలుపులను పగులగొట్టి తీశారు.లోపలకు పోలీసులు వెళ్లి చూడగా స్నానం గదిలో షకీల్ మృతి చెంది ఉన్నాడు.అక్క సర్వారీ బేగం కుర్చీపై చని పోయి ఉంది.ఇద్దరి మృత దేహాలను పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.మూడు రోజుల క్రితం ఇద్దరు చనిపోయి ఉండవచ్చునని పోలీసలు భావిస్తున్నారు.ఇంత వరకు వారి కోసం బంధువులు ఎవరూ రాలేదు.వృద్ధాప్యం వల్ల కదలిలేని స్థితిలో అక్క,తమ్ముడు చని పోయి ఉంటారని పోలీసులు తెలిపారు..ఈ కేసును మీర్‌చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నాతో పబ్ కి రా.. లేదంటే నీ సంగతి చూస్తా..

జూబ్లీహిల్స్‌లో మహిళా ఉద్యోగికి మరో ఉద్యోగి వేధింపులు

జూబ్లీహిల్స్, జనవరి 29, ప్రభాతవార్త: జూబ్లీహిల్స్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధించిన ఘటనలో సంబంధిత ఉన్నత ఉద్యోగిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం ..మాదాపూర్ ఎన్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో నివసిస్తున్న ఒక యువతి (30) జూబ్లీహిల్స్ లోని ఒక ప్రైవేట్ లిమిటెడ్‌లో హెచ్ఆర్, టెక్నాలజీ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అదే సంస్థలో ఉన్నతాధికారిగా ఉన్న డాక్టర్ స్వామి రెడ్డి ఉరాడి 2024 ఏప్రిల్ నుంచి తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ బాధితురాలిపై అనవసర లైంగిక వ్యాఖ్యలు చేయడం, అభ్యంతరకరంగా ప్రవర్తించడం, తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నాడు. యువతి అతన్ని నిరాకరిచినా లెక్కచేయకుండా ప్రైవేట్‌గా కలవాలని ఒత్తిడి చేసి, కార్యాలయంలో ఈ పట్ల తప్పుడు వాతావరణాన్ని సృష్టించాడు. తాను చెప్పిన మాట వినడం లేదని ఆమె ఉద్యోగ బాధ్యతలు, హోదాను తగ్గించడంతో పాటు, ఆమెపై అపప్రచారం చేశాడు. ఈ విషయాన్ని సంస్థలోని సీనియర్ ఉద్యోగుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో యువతి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను తీవ్ర మానసిక, శారీరక వేదనకు గురయ్యానని పేర్కొంటూ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీ షీటర్ పై పీడీయాక్ట్

యాకుత్‌పుర,జనవరి 29 ప్రభాతవార్త : హైదరాబాద్ సిటి పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ ఉత్తర్వులు మేరకు వరుస నేరాలకు పాల్పడుతున్న పాతబస్తీకి చెందిన రౌడీ షీటర్ మీర్ అక్బర్ అలీ (32)పై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు రెయిన్‌బజార్ పోలీసులు తెలిపారు.పాతబస్తీలోని యాకుత్‌పుర,గంగానగర్ నాలా ప్రాంతానికి చెందిన మీర్ అక్బర్ అలీ డిసిఎం డ్రైవర్.మీర్ అక్బర్ అలీపై గతంలో హత్య,హత్యాయత్నం,దోపిడీ,మాదక ద్రవ్యాల విక్రయం,ఆర్మ్ యాక్ట్ వంటి దాదాపు 25 క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి.గతంలో అక్బర్ అలీపై రెండు సార్లు పీడీ యాక్ట్ ప్రయోగించినప్పటికి ప్రవర్తనలో మార్పు రాకపోవటంతో మూడవ సారి ఈ కఠిన చట్టాన్ని అమలు చేశారు.నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలు మేరకు రెయిన్‌బజార్ పోలీసులు మీర్ అక్బర్ అలీపై పిడి యాక్ట్ అమలు చేసి.నింధితుడిని చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.

నేడు జాతీయ నూనెగింజల కిసాన్ మేళా

అత్తాపూర్ జనవరి29, ప్రభాతవార్త : ఐసీఏఆర్-భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ నూనెగింజల కిసాన్ మేళా-2026 ఈరోజు శంషాబద్ మండల పరిధిలోని నర్కుడ పరిశోధనా క్షేత్రంలో నిర్వహించనున్నట్లు ఐసిఎఆర్-ఐఐఓఆర్ డైరెక్టర్ డా. ఆర్. కె. మాథూర్ తెలిపారు. రైతులతో నేరుగా అనుసంధానం ఏర్పరచుకుని, నూనెగింజల పంటల్లో ఉత్పాదకతను పెంచి రైతుల ఆదాయాన్ని మెరుగుపరిచే సాంకేతికతలను ప్రదర్శించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.ఈ రైతు మేళా కార్యక్రమం ద్వారా, మెరుగైన నూనెగింజల రకాలు, పంట ఉత్పత్తి మరియు సంరక్షణ సాంకేతికతలు, ఉత్తమ సాగు పద్ధతులపై క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు, ఐసీఏఆర్ శాస్త్రవేత్తలతో నేరుగా భేటీ అయ్యి, ఆయా సమస్యలపై కూలంకషంగా చర్చించే అవకాశాన్ని కల్పించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి సుమారు 350 మంది రైతులు ఈ జాతీయ ప్రాధాన్యత గల కిసాన్ మేళాలో పాల్గొననున్నారు.కార్యక్రమంలో విస్తృత క్షేత్ర సందర్శనలు, సాంకేతిక పరస్పర చర్చలు మరియు కిసాన్ మేళా సమావేశం నిర్వహించబడతాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ డైరెక్టర్ డా. బి. గోపీ ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, డా. ఆర్. కె. మాథూర్, డైరెక్టర్, ఐసీఏఆర్-ఐఐఓఆర్‌తో పాటు సంస్థకు చెందిన సీనియర్ శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, సంస్థ చేపడుతున్న అవుట్‌రీచ్ మరియు సాంకేతిక విస్తరణ కార్యక్రమాలపై వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో వరి, చిరుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలు మరియు అనుబంధ రంగాల్లో పరిశోధనలు చేస్తున్న వివిధ జాతీయ పరిశోధనా స్థానాలు తో పాటుగా, పంటల యాంత్రీకరణలో భాగస్వామ్యులైన వివిధహ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొని వారి ఉత్పత్తులను ఎక్సిబిషన్ స్టాల్స్ లలో ప్రదర్శించనున్నారు.మెరుగైన నూనె గింజల రకాలు/సంకర రకాలను సాగు చేయడం, శాస్త్రీయ సాగు పద్ధతులను అమలు చేయడం మరియు సకాలంలో సాంకేతిక సలహాలు అందించడం ద్వారా నూనెగింజల పంటల్లో దిగుబడి లోటును తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

: మేడ్చల్ జిల్లా రవాణా శాఖాధికారి రఘునందన్ గౌడ్


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిసుతన్న దృశ్యం

పేట్ బషీరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని మేడ్చల్ జిల్లా రవాణా శాఖాధికారి రఘునందన్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పేట్ బషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 సంవత్సరానికి సంబంధించిన గణాంకాల ప్రకారం దేశంలో రోడ్డు ప్రమాదాలు 4.18 శాతం, ప్రమాదాల్లో మరణాలు 2.61 శాతం పెరగడం తీవ్ర ఆందోళనకరమని తెలిపారు. ముఖ్యంగా 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని వెల్లడించారు. పాదచారులు ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌పైనే నడవాలని, రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ లేదా సబ్‌వేలను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. అలాగే అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. నిద్రమత్తు కలిగించే మందులు (కఫ్ సిరప్స్ తదితరాలు) వాడిన సమయంలో వాహనాలు నడపకూడదని, రాత్రి వేళల్లో తప్పనిసరిగా డిప్పర్ లైట్లను వినియోగించాలని, మలుపుల వద్ద ఓవర్‌టేకింగ్‌కు ప్రయత్నించవద్దని రఘునందన్ గౌడ్ సూచించారు. ఈ సమావేశంలో మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ సాదుల శ్రీనివాసులు, అసిస్టెంట్ మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సికింద్రాబాద్ జిల్లా లేబర్‌సెల్ అధ్యక్షునిగా తేజగౌడ్

ముషీరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త: సంఘటిత, అసంఘ టిత కార్మికుల హక్కుల పరిరక్షణకై కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, సికింద్రాబాద్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన తేజగౌడ్ స్పష్టం చేశారు. ఈమేరకు గురువారం ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో సికింద్రాబాద్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌కు, ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ జాన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, కార్మికుల పక్షపాతిగా కాంగ్రెస్ నిలిచిందని అన్నారు. లేబర్ అడ్డాలలో కార్మికుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, కార్మికుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కనీస వేతనాలు, ఉపాధి హామీ భద్రతకు కాంగ్రెస్ పార్టీ తరఫున ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.

మల్లన్న జాతర ఏర్పాట్లు పరిశీలన

కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, జనవరి 29, ప్రభాతవార్త కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి కల్యాణం, శ్రీశ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి కల్యాణం (మల్లన్న జాతర) ఏర్పాట్లను గురువారం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ అధ్యక్షుడు పద్మారెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం నర్సా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మల్లన్న జాతరకు భౌరంపేట్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతర కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ, 1వ తేదీ ఆదివారం సాయంత్రం స్వామివారిని గంగకు తీసుకువెళ్లడం, 2వ తేదీ సోమవారం ఉదయం అమ్మవారికి, స్వామివారికి అభిషేకాలు, మధ్యాహ్నం కల్యాణ మహోత్సవం, సాయంత్రం బోనాల కార్యక్రమం, 3వ తేదీ మంగళవారం నాగవెళ్ళి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మల్లన్న జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి తలసాని

ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుంటున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవరెడ్డి నగర్, జనవరి 29, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నోమాన్‌ను మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం పరామర్శించారు. సనత్ నగర్ పరిధిలోని ఎస్ఆర్‌టి ప్రాంతంలో గల నోమాన్ నివాసంలో బుధవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుని, మూడు అంతస్తుల ఇంట్లోని సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి నోమాన్ నివాసానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించి, ప్రమాదానికి గల అసలు కారణాలను గుర్తించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బాలనగర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మణి పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, పార్టీ నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్, కరుణాకర్ రెడ్డి, జమీర్, బాలరాజ్, రహీం, మన్నన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు చదువుతో పాటు క్రమ శిక్షణ అవసరం

సమావేశంలో పాల్గొన్న అశ్రిత బాలల రక్షణ కమిటి చైర్ పర్సన్ సునీత

చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : బాలల రక్షణ ప్రధాన ధ్యేయమే అశ్రిత బాలల సంరక్షణ కమిటి ఉద్దేశ్యమని అశ్రిత బాలల రక్షణ కమిటి చైర్ పర్సన్ సునీత అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలిలోని అశ్రిత హోంలో గురువారం అశ్రిత హోం మేనేజర్ వి.పర్వతాలు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు మంచి క్రమ శిక్షణ, ఏకాగ్రత ఎంతో అవసరమని తెలిపారు. బాలికలు పట్టుదలతో చదువుకుని ఉన్నత రంగాలలో స్థిర పడాలని ఆమె తెలియజేశారు. అశ్రిత బాలల రక్షణ కమిటీ కార్యవర్గ సభ్యులు బి.శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ తల్లి దండ్రులు ఆడ పిల్లలను తప్పకుండ కనీసం డిగ్రీ వరకు చదివించాలని కోరారు. ఆడ పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని, విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. అశ్రిత హోంలో ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వి.పర్వతాలు అశ్రిత బాలల రక్షణ కమిటి కార్యవర్గ సభ్యులు బి.శ్యామ్ సుందర్, భానుమతి, అరుణ్, యు.అనిత, శ్రీజ పాల్గొన్నారు.

పేద రోగుల సహాయకులకు అన్నదానం

అఫ్జల్‌గంజ్, జనవరి 29 ప్రభాతవార్త: అసద్, అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యం కోసం వచ్చే సుమారు 400 మంది పేద రోగులకు ఉచితంగా ఎం.ఎన్.జె క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో ట్రస్ట్ చైర్మన్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల నుంచి పేద రోగులకు ప్రతినెల మూడు వారాలపాటు అన్నదానం చేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ హైదరాబాద్‌జిల్లా ఉపాధ్యక్షులు ఖాలేద్‌అహ్మద్, శంకర్, ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రియూనిట్ శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, జహియుద్దీన్, నహీం, హరీష్, మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న అసద్, అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ముజీబ్

వీఎన్ఆర్ పార్క్ కాపాడేందుకు సర్వే తప్పనిసరి

-అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్

నిజాంపేట్, జనవరి 29, ప్రభాతవార్త నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్‌లో సర్వే నంబర్లు 142, 143, 144లో విస్తరించి ఉన్న సుమారు మూడు ఎకరాల విస్తీర్ణం, దాదాపు 200 కోట్ల విలువైన వీఎన్ఆర్ పార్క్‌ను కాపాడేందుకు తక్షణమే ఏడి సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి గ్రామపంచాయతీ పరిధిలో పార్క్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడమే కాకుండా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన అనంతరం కోట్ల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటి, పార్కును అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అయితే గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి స్థాయి వ్యక్తి, అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఆర్డీఓ మల్లయ్య, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ ఏడి సర్వేయర్ శ్రీనివాస్‌లు తప్పుడు నివేదిక ఆధారంగా ఈ పార్క్ భూమి ప్రభుత్వ యూఎల్‌సీ భూమి కాదని, ప్రైవేట్ భూమి అని పేర్కొంటూ 2023 సెప్టెంబర్‌లో ప్రైవేట్ కన్స్ట్రక్షన్ సంస్థలు కబ్జా చేసి ఫెన్సింగ్ వేశారని ఆరోపించారు. ఈ విషయమై పూర్తి ఆధారాలతో కలెక్టర్‌కు, హైడ్రా అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయగా, ఈ నెలలో హైడ్రా అధికారులు వీఎన్ఆర్ పార్క్‌ను కబ్జా నుంచి విడిపించి, ఫెన్సింగ్ వేసి రక్షించడం హర్షించదగిన పరిణామమని ఆకుల సతీష్ అన్నారు. అయితే వీఎన్ఆర్ పార్క్ స్థలం ప్రభుత్వ భూమి అని, అలాగే పీఎన్ఆర్ కాలేజ్ స్కూల్

అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్

పరిధిలో సీలింగ్ భూమితో పాటు సర్వే నంబర్ 186లో ప్రభుత్వ భూమి కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల 27వ తేదీన ఏడి సర్వేకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, పీఎన్ఆర్ కాలేజ్ యాజమాన్యం సహకరించలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో పీఎన్ఆర్ కాలేజ్ ప్రభుత్వ భూమి, సీలింగ్ భూముల ఆక్రమణపై పూర్తిస్థాయిలో ఏడి సర్వే నిర్వహించి, ఆ సర్వే ఆధారంగా వీఎన్ఆర్ పార్క్ భూమిని శాశ్వతంగా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బాచుపల్లి పరిధిలోని సర్వే నంబర్లు 78, 80, 82, 83, 90, 95లకు చెందిన ప్రభుత్వ భూములను మైరాన్, క్యాడీర్ సంస్థలు ఆక్రమించుకున్నాయని, వాటిపై కూడా తక్షణమే సర్వే చేసి ప్రభుత్వ భూమిని రక్షించాలని మరో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, పాండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ సాంకేతిక విద్యను మహిళలు అందిపుచ్చుకోవాలి

-ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా. బాలకిష్టారెడ్డి

చిక్కడపల్లి జనవరి 29 (ప్రభాతవార్త) : విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖిస్ట్రాటజీస్ అండ్ చాలెంజెస్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఇన్ ఇండియాఖి అనే అంశంపై జరిగిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశం కళాశాల ప్రధానాచార్యులు డా. కె.ప్రభు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా.వి. బాలకిష్టారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ.... తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. రెండు రోజులలో ఈ సెమినార్ లో భాగంగా మహిళా సాధికారత గురించి చర్చలు, పత్ర సమర్పణలు జరిగాయని, వీటి సారాంశం ప్రాక్టికల్ రూపంలోకి, ఆలోచనలలో మార్పు వచ్చినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ నాయుడు అశోక్ మాట్లాడుతూ.. మహిళ సాధికారతకు మొట్టమొదటిసారి కృషి

కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ డా. వి. బాలకిష్టారెడ్డి

చేసిన వాళ్లు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలని, వీరిని సమాజం ఆదర్శంగా తీసుకున్నప్పుడు మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. సదస్సు కన్వీనర్ డా. ఎస్. రమాదేవి మాట్లాడుతూ రికార్డు స్థాయిలో ఈ సదస్సుకు 223 పత్రాలు వచ్చాయని, మహిళా సాధికారత గురించిన అన్ని అంశాలపై పత్ర సమర్పణలు జరిగాయని తెలిపారు. అతిథి డా. వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.... మహిళలు ఆర్థిక రంగంలో సాధికారతను సాధించాలని, నాణ్యమైన విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. ఆర్. లావణ్య, పత్ర సమర్పకులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి

గోషామహల్, జనవరి 29ప్రభాతవార్త: గోల్కొండ జోనల్ మహానగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను వేగ వంతం చేయాలని జోనల్ కమీషనర్ డాక్టర్ ముకుంద రెడ్డి ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. గురువారం గోల్కొండ జోన్ పరిధిలోని మాసాబ్‌ట్యాంకు సర్కిల్ 34 పరిధిలో డిప్యూటి కమీషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇతర ఫీల్డ్ సిబ్బందితో కలినిఆయా అభివృద్ధి పనులను పరిశీలించారు. ముఖ్యంగా కొనసాగుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల పనులను ఆయా విభాగాల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. సప్దరియా పార్క్, విజయ్ నగర్ కాలనీ, దేవునికుంట శ్మశానవాటిక, విజయ్‌నగర్ కాలనీ, మల్లేపల్లి పుట్‌బాల్‌గ్రౌండ్, జాకీర్‌హుస్సేనీ కమ్యూనిటి హాల్, ఆగాపురా, మల్లేపల్లివార్డులను తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలైనంత తొందరంగా ఆయా ప్రాజెక్టు అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పరిశుభ్రతకుఅధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెత్తా చెదారాన్ని ఎప్పటికి

అభివృద్ధి పనులను పరిశీస్తున్న గొల్కొండ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి

కప్పుడు యుద్ధప్రతిపాధిక ఎత్తివేయాలన్నారు. హోటల్స్, తిను బండారాలను అమ్మకాలు చేసే వారు చెత్తాచెదారాన్ని ప్లాస్టిక్ సంచుల్లో వేసి చెత్తవాహనం వచ్చినప్పుడు వేయాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ వేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ జోనల్ వెంట డి.సి.లు శోభశంకర్, దశరత్, కార్పొరేటర్ జుప్పెకర్, డిప్యూటి ఇఇ ఎస్ డబ్ల్యుఎం శ్రీనివాస్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులు, యువతీయువకులకు ఎంసిడబ్ల్యూఎ చేయూత : ఛైర్మన్ చెన్నయ్య

సైఫాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: నిరుపేద విద్యార్థులకు, యువతీయువకులకు, మహిళలకు ఆర్థికంగా చేయూత, ఉన్నత విద్యా, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మాల కమ్యూనిటి వెల్ఫేర్ అసోసియేషన్ (ఎంసిడబ్ల్యూఎ) ఆవిర్భవించిదని, నూతన ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య చెప్పారు. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జి.చెన్నయ్యతోపాటు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.విజయ్‌కుమార్ అసోసియేన్ 'లోగో'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జి.చెన్నయ్య మాట్లాడుతూ ఈ అసోసియేషన్ సంఘం ఐక్యతకు ప్రతీకని, సామాజిక చైతన్యానికి సాంకేతిక మార్పు కోసం మొదలైన పోరాటానికి గుర్తుని చెప్పారు. అలాగే మౌనంగా ఉండదని, రాజీ పడదని వెనకడుగు వేయదని, ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని చెప్పారు. అన్ని వర్గాల పేదలను అదుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. రానన్ను రోజుల్లో మరింతగా బలోపేతం చేసి

లోగోను ఆవిష్కరిస్తున్న జి.చెన్నయ్య, ఎన్.విజయ్‌కుమార్ తదితరులు

కరుణ, ఐక్యత, జ్ఞానం, అభివృద్ధికి పాటు పడుతుందన్నారు. ఎన్. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక మాల సమాజం గౌరవం కోసం తీసుకున్న దృఢమైన నిర్ణయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సహాయకారిగా ఉంటుందన్నారు. పోరాటానికి వెనుకడుగు వేయని నాయకుడు జి.చెన్నయ్యకు అప్పగించిన బాధ్యతే ఛైర్మన్ పదవి అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మంద రంజిత్‌కుమార్, ప్రతినిధులు బంగి ఆండారావు, జైకుమార్, అశోక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబాజా సేఇండియా 2026 నిర్వహణకు ఒప్పందం

నిజాంపేట్, జనవరి 29, ప్రభాతవార్త యువ ఇంజనీర్లను ప్రోత్సహిస్తూ అనుభవాధారిత ఇంజనీరింగ్ విద్యకు మరింత బలం చేకూర్చే దిశగా బాజా సేఇండియా, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కీలక అడుగు వేశాయి. ఎంబాజా సేఇండియా 2026 భౌతిక రౌండ్ నిర్వహణ కోసం ఇరు సంస్థలు అవగాహన ఒప్పందంపై గురువారం సంతకం చేశాయి. ఈ పత్రిష్టాత్మక పోటీని హైదరాబాద్ సమీపంలోని నర్సాపూర్‌లో ఉన్న బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యకమ్రంలో బివిఆర్ఐటి హైదరాబాద్ ప్రిన్సిపల్ డా. కె.వి.ఎన్.సునీత, బివిఆర్ఐటి నర్సాపూర్ ప్రిన్సిపల్ డా.సంజయ్ దూబే, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.విష్ణురాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, డైరెక్టర్ డా.పి.శ్రీనివాస్‌రాజు, బాజా సేఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలరాజ్ సుబ్రహ్మణ్యం, కన్వీనర్ ఆలీ సయ్యద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007లో ప్రారంభమైన ఈ పోటీ నేడు దేశవ్యాప్తంగా విస్తరించి ప్రధాన ఇంజనీరింగ్ ఈవెంట్‌గా ఎదిగిందన్నారు. భవిష్యత్ మొబిలిటీ సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థుల్లో సాంకేతిక, సమస్య పరిష్కారం, సహకార నైపుణ్యాలను పెంపొందించడంలో బాజా సేఇండియా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. జాతీయస్థాయి భాజ ఈవెంట్ నిర్వహించడం సంస్థకు గర్వకారణం అని తెలిపారు, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి విష్ణు రాజు నాయకత్వ పేరన్నతో స్థిరమైన భవిష్యత్తుకు సిద్ధమైన మొబిలిటీ పరిష్కారాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఎంబాజా సేఇండియా 2026 ఫేజ్3 భౌతిక రౌండ్‌ను ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనుండగా, అనంతరం హెచ్ఆర్ మీట్‌ను మార్చి 2, 3వ తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు మణికొండ మర్రిచెట్టు వద్ద ఆల్‌పార్టీస్ ఆధ్వర్యంలో నిరసన - బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

నార్సింగి, జనవరి 29 ప్రభాతవార్త : జల మండలి అధికారుల ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ నేడు మణికొండ మర్రిచెట్టు సర్కిల్ వద్ద ఆల్ పార్టీస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు ఈ నిరసన కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఎలాంటి సాంకేతిక పద్ధతిని పాటించకుండా ఐదేళ్ల మంచినీటి బిల్లులను ఒకేసారి చెల్లించాలని జల మండలి అధికారులు ప్రజలకు ఆదేశాలు జారీ చేయడం దారుణమన్నారు. అనేకమార్లు ఈ విషయంపై జల మండలి అధికారులను కలిసి, ఐదేళ్ల బిల్లులు ఒకే సారి పేదలు చెల్లించుకోలేరని, దీన్ని మార్చాలని కోరినా ప్రయోజనం లేకపోయిందన్నారు. ఈ బిల్లులను పంపించిన అధికారులపై ప్రజలంతా భగ్గున మండిపడుతున్నారని తెలిపారు. అధికారుల ఏకపక్ష నిర్ణయాలను వెనక్కి తీసుకొని, ఎప్పటి బిల్లులు అప్పుడే వసూలు చేసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చేపడుతున్న నిరసన కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, బాధిత ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు.

సినారె మరణించినా ఆయన పాటలు చిరాయువులే

హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి జనవరి 29 ప్రభాతవార్త : సమాజాన్ని ప్రభావితం చేసేది సాహిత్యం సంగీతం అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు సామాన్య ప్రజలకు చేరువ చేసే సాహిత్యం చిరాయువులు అని ఆయన చెప్పారు. గురువారం శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై రసమయి సాంస్కృతిక సంస్థ శ్రీమతి సుశీలానారాయణ రెడ్డి సాహితీ పురస్కారం ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ చిల్లర భవాని దేవి బహుకరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న బండారు దత్తాత్రేయ పురస్కారం భవానీ దేవి కి ప్రదానం చేసి మాట్లాడారు సినారె మరణించినా ఆయన పాటలు గేయాలు చిరాయువులు గా ఉన్నాయి అన్నారు ఆయన సాహితీ వారసత్వం కొనసాగించే లా సుశీలా నారాయణ రెడ్డి పేరిట అవార్డ్ నలభై మూడు ఏళ్ళు గా రచయిత్రి లకు బహుకరించటం విశేషం అన్నారు రచయిత్రి లు సామాజిక దృక్కోణం రచనలు చేయగలరు అన్నారు భవాని దేవి అట్టి రచయిత్రి అని అభినందించారు అధ్యక్షత వహించిన తెలంగాణ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివా రెడ్డి మాట్లాడుతూ నలభై మూడు ఏళ్ళు గా రచయిత్రి లకు అవార్డ్ ఇస్తున్న ఒకే ఒక సంస్థ సుశీల నారాయణ రెడ్డి

ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ చిల్లర భవాని దేవి కి సుశీలానారాయణ రెడ్డి సాహితీ పురస్కారం ప్రధానం చేస్తున్న హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, చిత్రంలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డాక్టర్ ఎం కె.రాము తదితరులు

ట్రస్ట్ అని చెప్పారు నారాయణ రెడ్డి తెలుగు సాహితీ వరం అన్నారూ కార్యదర్శి జె చెన్నయ్య పురస్కార గ్రహీత భవానీ దేవి నీ పరిచయం చేస్తూ బహు ప్రక్రియలు ప్రజ్ఞాశాలి భవాని అన్నారు భవానీ దేవి స్పందన చేస్తూ సామాజిక దృష్టితో తన రచన లు ఉంటాయి అన్నారు డాక్టర్ ఏం కె రాము స్వాగతం పలికిన వేదిక పై నరసింహప్ప సినారె మనమరాలు మనస్విని తదితరులు పాల్గొన్నారు తొలుత ఆశాలత వ్యాఖ్యానం లో రామాచారి శిష్య బృందం సినారె గీతాలు మధురం గా ఆలపించారు.

బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి పార్టీలే

-రాజకీయ కూటమి సెక్రటరీ జనరల్ కపిలవాయి దిలీప్‌కుమార్

ముషీరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త: బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి పార్టీలేనని రాజకీయ కూటమి సెక్రటరీ జనరల్ కపిలవాయి దిలీప్‌కుమార్ విమర్శించారు. గురువారం కవాడిగూడలోని తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ కార్యాలయంలో రాజకీయ కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతి పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను తెలంగాణ ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, బీజేపీ పార్టీ తెలంగాణలో చతికలపడిందని, ఈ నేపథ్యంలో వీటికి ప్రత్యామ్నాయంగా 9 పార్టీలు కలసి ఏర్పడిందే రాజకీయ కూటమి అని తెలిపారు. బహుజనులకే రాజ్యాధికారం, మేమెంతో మాకంత అనే లక్ష్యాల సాధనకై వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో సైతం రాజకీయకూటమి పోటీలో ఉంటుందని స్పష్టం చేశారు. అవినీతికి ఆలవాలమైన సింగరేణి సంస్థను మూసివేయాలని, పర్యావరణాన్ని, అడవులను, వన్యప్రాణులను రక్షించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ మైనింగ్ కార్యకలాపాలు కొనసాగించాలంటే 51శాతం కార్మికులకు, 25శాతం తెలంగాణ ప్రభుత్వానికి, 24శాతం కేంద్రానికి ఇస్తూ విధాన పరమైన నిర్ణయం తీసుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. కూటమి వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల ప్రదీప్‌గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. రాబోయే ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలలో కూడా మరికొన్ని పార్టీలను కలుపుకుని, రాజకీయ కూటమి అధిక

మేమెంతో మాకంత నాటా ఆంటూ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ రాజకీయ కూటమి నేతలు

స్థానాలను గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో నీళ్లు, నిధులు, నియామకాలు 85శాతం ఉన్న దళితులకు, బహుజనులకు దక్కలేదని, 15శాతం ఉన్న అగ్రవర్ణాలకే దక్కాయ

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే శ్రీగణేష్

పవర్ బోర్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, జనవరి 29 ప్రభాతవర్త: నియోజకవర్గ పరిధిలోని వార్డు 2 రసూల్ పుర కట్ట మైసమ్మ దేవాలయం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు మంచినీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్న విషయం నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన బస్తీల పర్యటనలో తన దృష్టికి రావడంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గురువారం నూతన పవర్ బోర్ వెల్ ను వేయించారు. తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపి తమ ప్రాంతంలో మంచినీటి ఎద్దడి పరిష్కారానికి పవర్ బోర్ వెల్ వేయిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ఆ ప్రాంత వాసులు ధన్యవాదాలు తెలిపారు. నవ కంటోన్మెంట్ నిర్మాణమే మనందరి ధ్యేయం కావాలని ఎమ్మెల్యే బస్తీ ప్రజలతో చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమాశంకర్, రసూల్ పుర ఏరియా ఇంజనీర్ రీరీ రెడ్డి , వార్డు 2 కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పాల్గొన్నారు

నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశాం : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఎనిమిది మున్సిపల్ వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని, తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లు కూడా అభివృద్ధి పనుల్లో పోటీ పడుతున్నారని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫలమండీ మున్సిపల్ డివిజన్ పరిధిలో గురువారం బ్యాంక్ కాలనీ, సీతారామ నగర్, మేడి బావి, రామాలయం, బీదల బస్తీ, టీ.ఆర్.టీ. క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పాద యాత్ర నిర్వహించారు. రు.97 లక్షల ఖర్చుతో వివిధ బస్తీలు, కాలనీల్లో సీ.సీ. రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్‌ను సమస్యల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. 50 సంవత్సరాలలో చేపట్టని పనులను గత పదేళ్ళలో పూర్తి చేశామని తెలిపారు. కార్పొరేటర్ సామాల హేమ, అధికారులు సువర్ణలత, మాధవి, విద్యా సాగర్, వేణు, కుశల్ , శ్రీకాంత్, యువ నేత రామేశ్వర గౌడ్, అధికారులు, పాల్గొన్నారు.

పాడుపు సంఘాలు బలోపేతానికి కృషి: డిసి బోగేశ్వర్

అల్వాల్, జనవరి 29 ప్రభాతవార్త: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ యంత్రాంగం సహాయ సహకారాలు ఉంటాయని అల్వాల్ డిసి బోగేశ్వర్ పేర్కొన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో పొదుపు సంఘాలకు చెందిన ప్రతినిధులుతో డిసి సమావేశం అయ్యారు. చిన్న మొత్తాలను పొదుపు చేయడం ద్వారా ఆర్థిక స్థిరత్వం కలుగుతుందన్నారు. తక్కువ వడ్డీలకు రుణాలు పొందడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన తెలిపారు.

క్రిస్మస్ ఫెస్ట్‌లో కార్పొరేటర్‌కు సన్మానం

కార్పొరేటర్ జితేందర్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

అల్వాల్, జనవరి 29 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ ఫెస్ట్ మరియు నూతన సంవత్సరం వేడుకలలో మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఓల్డ్‌అల్వాల్ సిటిజన్ కాలనీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఉత్సవంలో కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించడం జరిగింది. బేథల్ ప్రేయర్ మినిస్టర్స్, క్లావరీ గోస్పల్ ప్రేయర్ మినిస్టిరీస్‌కు చెందిన పాస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

సిఎండీని కలిసిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ జెఎసి

-టర్న్‌కీ సిస్టం కొనసాగిస్తామని చెప్పినట్లు వెల్లడి

సిఎండీ ముషారఫ్‌కి వినతిపత్రం ఇస్తున్న కందుకూరి శ్రీనివాస్, జిసిరెడ్డి, నక్కాయాదగిరి తదితరులు

హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త: తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ జేఏసీ గురువారం టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీని కలిసింది. ఈసందర్భంగా ప్రత్యేకంగా సమావేశమై టర్న్‌కీ సిస్టమ్‌పై సమగ్రంగా ప్రెజెంటేషన్ ఇచ్చింది. కాంట్రాక్టర్ల విన్నపాన్ని విన్న సిఎండీ టర్న్‌కీ సిస్టమ్‌ను తొలగించబోమని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు జెఏసీ చైర్మన్ కందుకూరి శ్రీనివాస్, కన్వీనర్ జిసిరెడ్డి తెలిపారు. ఈహామీతో వేలాది మంది కాంట్రాక్టర్లు, వారి కుటుంబాలకు ఊరట లభించిందన్నారు. కాంట్రాక్టర్లు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడి విజయం సాధించారని, త్వరలో తదుపరి కార్యక్రమాన్ని ప్రకటిస్తామని తెలిపారు.తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకుని సహకరించినందుకు సిఎండీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో కూడా టిజిఎస్‌పిడిసిఎల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజు మహారాజు, లైసెన్స్‌బోర్డు మాజీ మెంబర్ నక్కాయాదగిరి, నామని వెంకటేష్, వి పెద్ద పుల్లారావు, ఎం శ్రీనివాస్ గౌడ్, ఏ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

జీడిమెట్ల, జనవరి 29, ప్రభాతవార్త 125 గాజుల రామారం డివిజన్ నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం)లో నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫిబ్రవరి 1న నల్లగుట్ట శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ 25వ మహా పడిపూజ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అంతకముందు శ్రీ భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారికి ఎమ్మెల్యే ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ఆవరణలో మౌలిక వసతుల కల్పనపై పలు సమస్యలను ఎమ్మెల్యేకి విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కృపా కటాక్షాలు సంపూర్ణంగా భక్తులపై ఉండాలని, 25 సంవత్సరాల క్రితం కొంతమంది స్వాములతో గురుస్వామి, అలయ ధర్మకర్త దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రారంభమైన శివదీక్ష ఈ సంవత్సరం 108 స్వాముల దీక్షా తీసుకునేలా దేవాలయం అభివృద్ధి చెందిందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం శివ స్వాములు, భక్తుల సౌకర్యార్థం నిర్మించనున్న వంటశాల,

శివదీక్ష స్వాములతో ఎమ్మెల్యే వివేకానంద

డైనింగ్ హాల్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో శివ గురుస్వాములు పెంటయ్య, యాది లాల్, సురేష్ రెడ్డి, లవీర్ రెడ్డబోయిన, క్రిష్ణా రెడ్డి, యాదమ్మ, రాజు, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రారెడ్డి, పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, తారా సింగ్, బోయిని మహేష్, ప్రభుదాస్, ప్రసాద్, శివా నాయక్, గౌస్, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య పరిధిని నిర్వచించిన విశ్వసాహిత్యం గ్రంథం : ప్రముఖ రచయిత్రి డా. మృణాళిని

రవీంద్రభారతి, జనవరి 29 ప్రభాతవార్త : రచనల్లో మనం సాహిత్యం ఎలా వ్రాయాలో, ఎలా వ్రాయకూడదో తెలియజేస్తూ సాహిత్య పరిధిని నిర్వహించిన గ్రంథం విశ్వసాహిత్యం అని ప్రముఖ రచయిత్రి, పాత్రికేయురాలు, అనువాదకురాలు డా. సి.మృణాళిని అన్నారు. విశ్వ సాహిత్యం అనే పేరుతో 12 నెలలు, 12 మంది ప్రముఖ వ్యక్తులచే జూమ్ వేదికగా ప్రపంచభాషల సాహిత్య పరిమళాలను మనకు అందించాలనే సదుద్దేశ్యంతో డా. ఏనుగు నరసింహారెడ్డి విశ్వసాహిత్యం వ్యాససంకలనానికి రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలుగు సాహితీవనం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శాంతి కృష్ణ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. సి.మృణాళిని గౌరవ అతిథులు అంపశయ్య నవీన్, డా. ఏనుగు నరసింహారెడ్డి, చెలమచర్ల భాస్కర్‌రెడ్డి, సత్యాజీ, స్వాతిశ్రీపాద, చమన్, బి.సంపత్‌కుమార్, కొల్లూరి సోమశంకరం, డా. కృష్ణారావు, ఆడెపు లక్ష్మీపతి, సుధాకళ్యాణి తదితరులతో

విశ్వసాహిత్యం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మృణాళిని, అంపశయ్య నవీన్, ఏనుగు నరసింహారెడ్డి, స్వాతిశ్రీపాద, సుధాకళ్యాణి తదితర అతిథులు

కలిసి ప్రపంచ ప్రఖ్యాత గ్రంథాల పరిచయం, తెలుగు సాహితీవనం 10వ ప్రచురణ విశ్వసాహిత్యం వ్యాస సంకలనంను ఆవిష్కరించి ప్రసంగించారు. శాంతికృష్ణ మాట్లాడుతూ తెలుగు సాహితీవనం నుండి వస్తున్న 10వ ప్రచురణ ఇదని తెలిపారు. ఆడెపు లక్ష్మీపతి గ్రంథ పరిచయం కావిస్తూ ఈ పుస్తకంలో ఉన్న 12 ప్రపంచ ప్రసిద్ధ గ్రంథాల సాహిత్యాన్ని విపులంగా తెలిపారు. 12 పుస్తకాల్ని ఒకేచోట తెలుసుకున్న అనుభూతిని కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మృణాళిని ఘనంగా సత్కరించారు.

విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలి : టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీ దేవసేన

ప్రిన్సిపల్స్ సదస్సులో ప్రసంగిస్తున్న టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీ దేవసేన

కంటోన్మెంట్, జనవరి 29 ప్రభాతవర్త: సాంకేతిక విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర టెక్నికల్ అండ్ కాలేజీయేట్ విద్యా కమిషనర్ ఏ. శ్రీ దేవసేన తెలిపారు శుక్రవారం సికింద్రాబాద్ మారేడ్ పల్లి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ మహిళా కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ప్రభుత్వ ప్రిన్సిపల్స్ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు పారిశ్రామిక రంగాలలో మరింత అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు పోటీ ప్రపంచంలో సాంకేతిక రంగాలలో మార్పులు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి పుల్లయ్య,డిప్యూటీ డైరెక్టర్ లు గిరిబాబు, ఖదీర్, మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సువర్ణ లత, ఎలక్ట్రానిక్స్ కళాశాల ప్రిన్సిపల్ బి. రామ్ మోహన్ రెడ్డి లతోపాటు రాష్ట్రంలోని 57 ప్రభుత్వ పాలిటెక్నక్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో వైశ్య కులస్తులకు సముచిత స్థానం కల్పించాలి : సత్యనారాయణ గుప్త

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కాచం సత్యనారాయణగుప్త తదితరులు

హైదరాబాద్,జనవరి 29,ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల్లో వైశ్య కులస్తులకు అన్ని పార్టీలు సముచిత స్థానం కల్పించాలని రాజకీయాల్లో మేమెంతో మాకంత అన్న పద్ధతిలో సీట్లు కేటాయించాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్త డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైశ్యులకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపు విషయంలో ఇప్పటికే బీజేపీ, జనసమితి, జాగృతి తమకు హామీ ఇచ్చారన్నారు. బిఆర్ఎస్ హయాంలో పదకొండు కార్పొరేషన్‌లు ఇచ్చిన ఘనత ఉందని, అధికార పార్టీ కాంగ్రెస్ కనీసం ఈసారైనా వైశ్యులకు ఎక్కువ సంఖ్యలో సీట్లు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండేళ్లు ఐనా వైశ్య కార్పొరేషన్‌కు నిధులు ఇచ్చింది లేదన్నారు. వైశ్యులకు సీట్లు కేటాయించని పార్టీ ల వైఖరిని ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎండగడతామని ప్రతీ పార్టీ వైశ్యులకు జనాభా దామాషా ప్రకారం ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఐదు శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వేదిక నాయకులు కొత్త రవి, దయాకర్, బుద్ధ ప్రవీణ్, ఆంజనేయులు, మురళి, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అలియాబాద్ జలమండలిలో ఘనంగా గ్యార్వీ షరీఫ్

చాంద్రాయణగుట్ట, జనవరి 29, ప్రభాతవార్త : పాతబస్తీ అలియాబాద్ జలమండలి కార్యాలయంలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. కార్యాలయ ఆవరణలో సాంప్రదాయ జెండాను ప్రతిష్ఠించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వాటర్‌వర్క్స్ డీఎం వినోద్ భార్గవ్, సీజీఎం నాగేందర్, డివిజన్-8 జీఎం భాస్కర్, డివిజన్-1 జీఎం జాని షరీఫ్, అలియాబాద్ డీజీఎం చంద్రు, మేవా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్తర్ అలీ, సెక్షన్ మేనేజర్లు, ఏటీఓలు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, ఉద్యోగులు పాల్గొని దర్శించుకున్నారు. ఇటీవల అలియాబాద్ డీజీఎంగా పూర్తిస్థాయిలో బాధ్యతలు చేపట్టిన చంద్రును మేవా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్తర్ అలీ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఆ తరువాత ఉద్యోగులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

అలియాబాద్ డీజీఎం చంద్రును సన్మానిస్తున్న మేవా ప్రధాన కార్యదర్శి అక్తర్‌అలీ

సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన దుండిగల్ సర్కిల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్

దుండిగల్, జనవరి 29, ప్రభాతవార్త దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను దుండిగల్ సర్కిల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ గురువారం ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు పిల్లలను శారీరకంగా ఆరోగ్యంగా, దృఢంగా తీర్చిదిద్దడమే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ పోటీ స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ తాసిల్దార్ ఎన్. రాజేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారులను అప్పగించిన పోలీసులు

తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

చాంద్రాయణగుట్ట, జనవరి 29, ప్రభాతవార్త : తప్పిపోయిన ఇద్దరు చిన్నారులను క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన ఫలక్‌నుమా పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య కథనం ప్రకారం...బీబీకా చష్మా ప్రాంతానికి చెందిన పండ్ల వ్యాపారి అబ్దుల్ నజీర్ కూమారుడు అబ్దుల్ రిజ్వాన్ (3), అదే ప్రాంతంలో నివసించే షేక్ సాధిక్ కూతురు ఇక్రా (2)లు ఆడుకుంటూ వెళ్లి కనిపించకుండా పోయారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులు ఫలక్‌నుమా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన సీఐ సీతయ్య ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దింపారు. సీసీ కెమెరాలను శోధించారు. 45 నిమిషాల్లో తప్పిపోయిన ఇద్దరు చిన్నారులు అబ్దుల్ రిజ్వాన్, ఇక్రాలను క్షేమంగా కనుగొన్నారు. వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు చూపిన ఆధారాలతో సంతృప్తి చెందిన పోలీసులు ఇద్దరు చిన్నారులను అప్పగించారు. తమ పిల్లలను క్షేమంగా అప్పగించిన పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీలకు అతీతంగా ఆలయాల అభివృద్ధి : కూన శ్రీశైలంగౌడ్

చింతల్ గణేష్‌నగర్ అమృతాలయం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, చింతకుంట వెంకటేష్‌యాదవ్, దుర్గారావు, లింగంయాదవ్,నర్సింహ్మారెడ్డి

కుత్బుల్లాపూర్, జనవరి 29 ప్రభాతవార్త దైవచింతనతోనే సుఖశాంతులు సాధ్యమని కత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. చింతల్ గణేష్‌నగర్ అమృతాలయంలో వెలసిన శ్రీ శ్రీవేంకటేశ్వరస్వామి 11వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ బొడ్డువెంకటేశ్వరరావు, చింతకుంట వెంకటేశ్‌యాదవ్, లింగం యాదవ్, నాయకులు దుర్గారావు, నర్సింహ్మారెడ్డి, యాదగిరిబాపులతో పాటు సంకక్షేమ సంఘ ప్రతినిధులు ఆయనతోపాటు పాల్గొన్నారు. గణేష్‌నగర్‌లో గత 11 ఏళ్లుగా వార్షికోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. శ్రీ వేంకటేశ్వరుడి కరుణాకటాక్షాలతో ప్రజలు సుఖశాంతులతో తులతూగాలని కోరుతున్నామన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు, అన్నదానం స్వీకరించినట్లు వారు తెలిపారు.

రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడితే నగర బహిష్కరణ చేస్తాం : డిసిపి శ్రీనివాస్

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 29 ప్రభాతవార్త : ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండ రౌడీ షీటర్లు క్రమశిక్షణతో మెలగాలని రాజేంద్రనగర్ జోన్ డిసిపి ఎస్ శ్రీనివాస్ అన్నారు.పాతబస్తీ కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ ఆవరణలోగురువారం ఫలక్‌నుమా డివిజన్ పరిధిలోని కాలాఫత్తర్, కామాటిపుర, బహదూర్‌పుర, ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ల పరిధిలోని 69 మంది రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగర్ జోన్ డిసిపిఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో,ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండ మంచి క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు.రౌడీ షీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు,గ్రూపు తగాదాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.మాటి మాటికి

సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ డిసిపి ఎస్.శ్రీనివాస్

నేరాలకు పాల్పడితే రౌడీ షీటర్లపై పీడీ యాక్స్ నమోదు చేయటంతో పాటు నగరం నుంచి బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫలక్‌ను మా ఏసిపి జావిద్,కాలాఫత్తర్ సిఐ ఖలీల్ పాషా,కామాటిపుర ఇన్‌స్పెక్టర్ పి.ప్రసాద్,ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ సీతయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా రంగాలలో రాణించాలి

-తహసీల్దార్ రాములు,ఎంఈఓ శంకర్ రాథోడ్

అత్తాపూర్ జనవరి29, ప్రభాతవార్త : విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగాలలో రాణించాలని రాజేంద్రనగర్ తహసీల్దార్ బి.రాములు, ఎంఈఓ శంకర్ రాథోడ్ లు పేర్కొన్నారు.గురువారం రాజేంద్రనగర్ మండల స్థాయి టోర్నమెంట్ కం సెలక్షన్ శివరాంపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తహసీల్దార్ రాములు,ఎంఈఓ శంకర్ రాథో డ్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మండల స్థాయి టీంలు తాలూకా స్థాయిలో మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు.చదువుతో పాటు క్రీడాలు కూడా చాలా అవసరమని అన్నా రు.క్రీడాలు మానసిక ఉల్లాసాంతో పాటు శారీరక దృఢత్వాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకాలరు బహుమ తులు అందజేసి అభినందించారు.కబడ్డి మొదటి బహుమతి బాలికలు మైలార్‌దేవ్‌పల్లి,ద్వితీయ బహుమతి శివ రాంపల్లి నిలిచాయి.ఈ కార్యక్ర మంలో పాఠవాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్ ,వ్యాయ మ ఉపాధ్యాయులు,మండల ఇంచార్జీ కేతావత్ గాంగ్య నాయక్,పిటి పిడిఎస్ రంగారెడ్డి బాలస్వామి రెడ్డి, తరుణ్,వెంకట్ ,ప్రకాష్,అరుణ్, కార్తీక్,ఉపాధ్యాయులు కడుమూరి సుదర్శన్,సరళమ్మ,ప్రమిద,కామిశెట్టి వెంకటయ్య,పరమేశ, పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో ఈ-పెట్టీ కేసులో నిందితుడికి జైలు

జూబ్లీహిల్స్, జనవరి 29, ప్రభాతవార్త: బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక ఈ-పెట్టి కేసులో నిందితుడికి న్యాయమూర్తి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. మాదాపూర్ ప్రాంతంలో నివసించే బండారు హరికృష్ణ (31) విద్యార్థి దశలో ఉన్న సమయంలో ఒక యువతితో బ్యాచ్‌మేట్స్‌గా చదువుకున్నారు. చదువు పూర్తయ్యాక యువతి రోడ్ నెం.11లోని ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో హెచ్ఆర్‌గా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత హరికృష్ణ ఆమెను వెంబడిస్తూ, ఫోన్ సందేశాల ద్వారా వేధింపులకు గురిచేశాడు. అలాగే ఆమె కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేయడంతో యువతి పోలీసుల ఫిర్యాదు చేశారు.. ఈ పెట్టి కేసు నమోదుచేసి నిందితుడిని సెక్షన్ 70(సి) సీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి నాంపల్లిలోని పదో ప్రత్యేక న్యాయమూర్తి మంద మురళి ముందు హాజరు పర్చగా మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ మేరకు నిందితుడిని చంచల్గూడా జైలుకు తరలించారు

మెపెన్‌టర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

చాంద్రాయణగుట్ట, జనవరి 29, ప్రభాతవార్త : నిబంధనలకు విరుద్ధంగా మెపెన్‌టర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్ విక్రయిస్తున్న ఒక వ్యక్తిని దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 20వైల్స్ ఇంజెక్షన్లు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు కథనం ప్రకారం...ఫలక్‌నుమా జహనుమా నివాసి, గృహ నిర్మాణదారుడు అబ్దుల్ గఫార్ ఖాన్ (30) తేలికగా డబ్బు సంపాదించాలన్న దురాశతో బార్కాస్‌కు చెందిన అహ్మద్ నాధి వద్ద తక్కువ ధరకు మెపెన్‌టర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను ఖరీదు చేసి అవసరమైన వారికి ఇంటి దగ్గర ఎక్కువ ధరకు విక్రయిస్తున

లోకకల్యాణం కోసం మహారుద్ర సహిత సహస్ర చండీయాగం

గురూజీ ఆశీస్సులు తీసుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం. జనవరి29.ప్రభాతవార్త లోక కల్యాణం కోసమై, దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతో షాలతో ఉండాలని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో జగన్మాత సేవలో మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడలో నిర్వహించబడుతున్న మహారుద్ర సహిత సహస్రచండీ మహాయాగానికి బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కా ర్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్ర మా లు నిర్వహించి ఆఅమ్మ వారి దివ్య ఆశీస్సులను పొందారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు వెంకట్రాం రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, మరియు ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు వేగవంతమైన మరమ్మతులు

కుషాయిగూడ ప్రాంతంలో ప్రజా బాటలో భాగంగా పర్యటిస్తున్న హబ్సిగూడ ఎస్సీ వెంకన్న సైనిక్ కుమార్ డిఈ అన్వర్ పాషా...

కుషాయిగూడ, జనవరి 29, ప్రభాతవార్త. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలు మెరుగైన వసతులు కల్పించడానికి మరమ్మత్తులు వేగవంతంగా చేపట్టాలని హబ్సిగూడ సూపర్డెంట్ ఇంజనీర్ వెంకన్న పేర్కొన్నారు. విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా కుషాయిగూడ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోనీ సాకేత్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన ప్రజా బాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన సైనిక్పురి డి తో కలిసి పర్యటించారు. విద్యుత్ సరఫరా లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తులు వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. లూజ్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తులు, శ్రీ కటింగ్ మరమ్మత్తులు లాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి: కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి

మలక్ పేట, జనవరి 29, ప్రభాతవార్త: రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.ముసారాంబాగ్ డివిజన్ శాలివాహనగర్ కాలనీ లో రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులు, మనోరమ ఐటీఐ వృద్ధ రూ. 9 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను కాలనీ వాసులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీ లలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు.జిహెచ్ఎంసి డీలిమిటేషన్ వల్ల పనులకు నిధులు మంజూరు అయినప్పటికీ ప్రారంభించడానికి ఆలస్యం అవుతుందని వివరించారు. త్వరలో ఎస్బిఐ కాలనీ రోడ్, టీ జంక్షన్ రోడ్, ఇతర అన్ని పనులను త్వరగా పూర్తయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమం లో ఏ ఇ ముబీన్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సత్తిరెడ్డి, నాయకులు జక్క మోహన్ రెడ్డి యాదగిరి సురేందర్ ,కొంగర ప్రవీణ్ ,లక్ష్మీనారాయణ,వెంకట్ రెడ్డి ,ప్రీతి,నాగరాజ్, వెంకటేష్,పరశురాం,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా కళ్యాణ లక్ష్మి : ఎమ్మెల్యే బలాల

మహిళలకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్ పేట, జనవరి 29, ప్రభాతవార్త: కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మహిళలకు అండగా నిలుస్తున్నాయని మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే బలాల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ పేద మహిళల వివాహాలకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని కోరారు. మలక్ పేట్ నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అభ్యున్నతి కోసం పాటుపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ట్రంక్ లైన్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి

జలమండలి ఎండీతో మాట్లాడుతున్న కార్పొరేటర్

హయత్ నగర్, జనవరి 29 ప్రభాతవార్త: హయత్ నగర్లో ఫాతిమానగర్ నుండి పాత రోడ్డు మీదుగా రాఘవేంద్ర హోటల్ వరకు నూతన భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పైప్ లైన్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... హయత్ నగర్ డివిజన్లో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పైప్లైన్ నిర్మాణం చేపట్టి చాలా సంవత్సరాలు గడిచిన కారణంగా తరచూ పగిలిపోతూ రోడ్లు కుంగి పోతున్నాయన్నారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాహన దారులు ప్రమాదాలబారిన పడుతున్నారని వివరించారు. దీనిపై స్పందించిన జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ సమస్య తీవ్రతను గుర్తించి, అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

సమస్యల వలయంలో సరస్వతి నిలయం

-రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహణ లోపం
-పట్టించుకోని పాలకవర్గం.. అధికారులు

బడంగ్‌పేట్‌లో చూడవక్కగా ఉన్న రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం

భవనం గోడకు వేలాడుతున్న సిసి కెమెరాలు

భవనం వెనుక దుర్గంధం వెదజల్లుతున్న ఔట్‌లెట్ లేని డ్రైనేజీకి కప్పు లేని దృశ్యం

సరూర్‌నగర్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్‌లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రూ.4 కోట్లతో అన్ని హంగులు, సౌకర్యాలతో నిర్మించిన రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిర్వహణ సక్రమంగా లేక సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నది. బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయ భవనం పక్కనే నాదర్‌గుల్‌కు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డులో ఉన్న ఈ భవనం చూడడానికి చక్కగా కనిపిస్తున్నా లోపల పరికిస్తే మాత్రం అన్నీ సమస్యలు ఉన్నాయి. ఈ ప్రధాన లైబ్రరీ భవన నిర్వహణను ఓ సారి పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం అన్న చందంగా ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంలో సమస్యలు ఇక్కడికి చదువుకోవడానికే వచ్చే వారికి అసౌకర్యం కలిగిస్తున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఈ భవనంలోకి అడుగు పెట్టగానే అక్కడ గోడకు వేలాడుతున్న సిసి కెమెరాలు నిర్వహణా లోపాలను ఎత్తి చూపుతుండడం గమనార్హం. లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ఫిట్టింగ్ చేసిన గోడ నుండి గాలిలో వేలాడుతూ సంస్థ పాలకవర్గంతో పాటు ఇక్కడి అధికారుల పని తీరును ప్రశ్నిస్తున్నాయి. అసలు అవి పని చేస్తున్నాయో లేదో తెలియని పరిస్థితి ఉంది. ఇక పోతే చూడ చక్కనైన గ్రంథాలయ భవనం ముందు సుందరంగా అద్భుతంగా కనిపిస్తుంటే ఆ భవనానికి సంబంధించిన డ్రైనేజీ ఔట్‌లెట్ వ్యవస్థ పాలకులు, అధికారులను వెక్కిరిస్తున్నట్లు ఉంది. మూత లేని మ్యాన్‌హోల్ నుండి డ్రైనేజీ కంపు వ్యాపిస్తుడడంతో ఇక్కడికి పోటీ పరీక్షల నిమిత్తం చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు, నిరుద్యోగులు, పత్రికలు చదవడానికి వచ్చే వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అది వెదజల్లే దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నా ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. భవనానికి నీటిని అందించే సంపు సైతం దయనీయ పరిస్థితిలో ఉండడం విశేషం. ఇక్కడి సంపుపై శిథిలమైన మూతపై ఓ రేకును వేసి చేతులు దులుపుకున్నారు. బడంగ్‌పేట్ సర్కిల్ ఆఫీస్‌కు ఆనుకొని ఉన్న ఈ రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయ సమస్యలపై ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ జరుగుతున్న తరుణంలో బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయం పక్కనే ఉన్న ఈ భవనంలో ఉన్న పారిశుధ్యం, ఇతరత్రా సమస్యలు వెలెత్తి చూపుతున్నాయి.

గ్రంథాలయ సమస్యలను వెలుగులోకి తెచ్చిన భాజపా నేత

బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంపై దూకుడుగా వ్యవహరిస్తున్న బిజెపి రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయంపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో పలు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న బడంగ్‌పేట్ క్లస్టర్-1 అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి గురువారం గ్రంథాలయ భవనాన్ని సందర్శించి అక్కడి సమస్యలను బాహ్య ప్రపంచం దృష్టికి తెచ్చారు. భవనం గోడలపై వేలాడుతున్న సిసి కెమెరాలు, మూత లేని సంపు, బయటకు దుర్గంధాన్ని వెదజల్లుతున్న ఔట్‌లెట్ లేని డ్రైనేజీని ఆయన పరిశీలించి ఫైర్ అయ్యారు. ఇది పాలకులు, అధికారులు వైఫల్యానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. గ్రంథాలయం లోపల పాఠకులకు సరైన వసతులు కూడా లేవని ఆయన ఆరోపించారు. గ్రంథాలయ సమస్యలన్నీ పరిష్కరించకపోతే భాజపా ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతామని రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో రోడ్డు పనులు పూర్తి : అరవింద్‌శర్మ

రోడ్డు పనులను పరిశీలిస్తున్న అరవిందశర్మ తదితరులు

ఎల్.బి.నగర్, జనవరి 29 ప్రభాతవార్త: ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మతులు జరిగాయని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ పేర్కొన్నారు.ఆర్కేపురం డివిజన్ ఎస్బిఐ కాలనీ అధ్యక్షులు బిక్షంరెడ్డి కాలనీలోని రోడ్డు పూర్తిగా గుంతలమయం అయిందని, దీంతో ప్రజలరాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ద్రుష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సబితఇంద్రారెడ్డి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించడంతో వారు వెంటనే స్పందించి బుధవారం మరమ్మతులు చేపట్టి రోడ్డు పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తికావడంతో స్థానిక ప్రజల ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. కాలనీ వాసులు ఎమ్మెల్యే సబితాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతరెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేష్, నాయకులు కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, సిద్దగోని వెంకటేష్‌గౌడ్, పెంబర్ట్ శ్రీనివాస్, రమేష్‌కుర్మా, ముచింతల జగన్ పాల్గొన్నారు.

కెటిఆర్‌నగర్‌లో కార్పొరేటర్ రజితరెడ్డి పర్యటన

కేటిఆర్‌నగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, జనవరి 29 ప్రభాతవార్త : రామంతాపూర్ కేటీఆర్ నగర్ కాలనీలో గురువారం స్థానిక కార్పొరేటర్ మందముల రజిత రెడ్డి విస్తృత్తంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌లో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని పలువురు కోరారు.. కాలనీలో సిసి రోడ్డు సమస్య పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. దశలవారిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.ఈ.కార్యక్రమంలో డిఈ వెన్నెల్ గౌడ్, ఏఈ రాజ్ కుమార్, కెటిఆర్ కాలనీ అధ్యక్షులు హనుమంతు రెడ్డి, నరసింహా, కాంతారావు, తిక్కా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సందీప్, భాస్కర్, సల్ల ప్రభాకర్ రెడ్డి, నరసింహ, ప్రసాద్, జగన్, పవన్,ఎండి నజీర్, జనార్ధన్ రెడ్డి, రాధమ్మ, సత్యమ్మ, రేణుక పద్మ శారద పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి : అందెల శ్రీరాములు యాదవ్

పార్టీ నేతలకు దిశానిర్దేశనం చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్: పక్కన బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్, పెండ్యాల నర్సింహ తదితరులు

సరూర్‌నగర్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించి అభివృద్ధి సంక్షేమం పేరుతో కాలయాపన చేస్తూ మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్ లోని నాదర్‌గుల్‌లోనున్న మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో గురువారం జిల్లెలగూడ, మీర్‌పేట్, ప్రశాంతిహిల్స్ డివిజన్లకు చెందిన బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. మీర్‌పేట్ క్లస్టర్ 1, 2 పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అందెల పార్టీ నేతలకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. మరో వైపు కేంద్రంలోనున్న ప్రధాని నరేంద్ర మోడి నాయత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం సాధించిన విజయాలను, అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీకి అంకిత భావంతో పని చేసి అన్ని డివిజన్లలో బిజెపి గెలుపే ధ్యేయంగా పని చేసి పార్టీ పతాకాలను రెపరెపలాడించాలని అందెల సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు, కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ముత్తంగి కరుణానిధి, మీర్‌పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శులు ద్యాసాని తిరుపతిరెడ్డి, ఇంద్రావత్ రవినాయక్, సిద్దాల శ్రీనివాస్ కురుమ, వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎ.భీమ్‌రాజ్, రాత్లావత్ నీలా రవినాయక్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, పాలమూరి విజయలక్ష్మి రాజు, కొంద్రు గౌరీ శంకర్, నాయకులు సూల ప్రభాకర్, యాదగిరి యాదవ్, బెల్లంకొండ నాగరాజు, వరికుప్పల బుచ్చిరాములు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో సిసి రోడ్డు పనులు : శ్రీవాణి

ఇందిరానగర్‌లో సిసి రోడ్డు పనులు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, జనవరి 29 ప్రభాతవార్త : ఇందిరానగర్‌లో సిసి రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇందిరానగర్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు దశలవారిగా పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. పనులు నాణ్యత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేతశ్రీ, జలమండలి అధికారి జంగయ్య, మహేందర్, బిజెపి నేతలు ం కొండ కృష్ణమూర్తి, సంకూరి కుమారస్వామి, శీలం సోమశేఖర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట అలీకేఫ్ నుంచి నల్ల చెరువు వరకు లింక్ రోడ్డు

ఉప్పల్, జనవరి 29 ప్రభాతవార్త : అంబర్ పేట అలీకేఫ్ నుంచి ఉప్పల్ నల్ల చెరువు వరకు రహదారి నిర్మాణానికి జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ అమోదం తెలిపిందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అలీకేఫ్ నుంచి నల్ల చెరువు వరకు రహదారి నిర్మించేందుకు రూ.160 కోట్లతో ప్రణాళికలు రూపొందించారని, స్టాండింగ్ కమిటి అమోదం తెలిపిందని తెలిపా రు. అలీకేఫ్ నుంచి ఉప్పల్ నల్ల చెరువు వరకు వరంగల్ జాతీయ రహదారికి కలుపుతూ మరో రహదారిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలుపడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారని తెలిపారు. ఈ రహదారి ఏర్పాటుకు కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బడంగ్‌పేట్ సర్కిల్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

బడంగ్‌పేట్ సర్కిల్‌లో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న డిసి సరస్వతి

సరూర్‌నగర్, డిసెంబర్ 29 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్-16లో నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా పారిశుధ్య సిబ్బంది వివిధ డివిజన్లలో శుభ్రం చేసిన ప్రాంతాల్లో ముగ్గులు వేశారు. గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల సందర్భంగా గురువారం నాదర్‌గుల్, బడంగ్‌పేట్, ప్రశాంతిహిల్స్, మీర్‌పేట్, జిల్లెలగూడ, బాలాపూర్ డివిజన్లలోని పలు ప్రాంతాల్లో చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అదే విధంగా పలు చోట్ల ప్రజలు చెత్త వేయకుండా శుభ్రం చేసిన చోట్ల ముగ్గులు వేశారు. అయితే స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ పి.సరస్వతి డివిజన్లలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులకు, సిబ్బందికి పారిశుధ్యంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఇఇ అభినయ్‌కుమార్, ఎఇ గంగా ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ వంకాయల యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ ఎం.నర్సింహ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాము, వార్డు అధికారులు, సానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహారుద్ర సహస్ర చండీయాగం

-పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి.కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

తుర్కయంజాల్ జనవరి 29,ప్రభాతవార్త వెళ్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో మహా సహస్ర చండీ యాగంలో భాగంగా 2వ రోజు చండీ అనుష్టానములు, రుద్ర పారాయణదులు, అభిషేకం, లక్ష బిల్వర్చన, మేధా దక్షి ణా మూర్తి హోమలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్యంఅతిథిగా ఇబ్రహీంపట్నం నీయోజక వర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డిలు పాల్గొని శ్రీ రేణుక అమ్మ వారిని దర్శించుకున్నారు. వేద పండితుల చేత హోమాలు, యజ్ఞాలు పాలాభిషేకం శివునికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ యాగంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, ఎలిమినేషన్ నరసింహారెడ్డి, సామ భీమిరెడ్డి, వెంకట్ రెడ్డి (జానీ) వెంకట్ రెడ్డి, ఓర్సు శ్రీను,తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఖోఖో జట్టుకు రాజశ్రీ విద్యార్థిని

ప్రణతిని అభినందిస్తున్న కరస్పాండెంట్

హయత్ నగర్, జనవరి 29 ప్రభాతవార్త : పెద్ద అంబర్పేట్ లోని రాజశ్రీ విద్యామందిర్ లో 8వ తరగతి చదువుతున్న జె. ప్రణతి జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయినట్లు కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జనవరి 18 నుండి 20 వరకు మహబూబ్ నగర్లోని నారాయణపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయినట్లు వివరించారు. జాతీయ స్థాయి పోటీలు రాజస్థాన్లోని కురుక్షేత్రలో ఈ నేల 31 నుండి ఫిబ్రవరి 5 వరకు జరుగుతాయని కోచ్ నీలేష్ తెలిపారు. కార్య క్రమంలో ప్రధానోపాధ్యయురాలు రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

అడ్డుగా ఉన్న కంటైనర్ డబ్బాను తొలగించాలి : కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: సైదాబాద్ మెయిన్ రోడ్డు నుండి ధోభీఘాట్ చౌరస్తాలోని ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లే దారిలో ఉన్న కంటైనర్ డబ్బాను పక్కకు జరపాలని అధికారులకు కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సూచించారు. కంటైనర్ డబ్బా రోడ్డుకు అడ్డుగా ఉండడం వల్ల స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సూచించారు.

అరోరా డీమ్డ్ యూనివర్సిటీలో ఘనంగా శాంతి ర్యాలీ

విద్యార్థులు భారత రాజ్యాంగం యొక్క భారీ చిత్రపటాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, డీన్‌లకు అందజేస్తున్న దృశ్యం

మలక్ పేట,జనవరి 29, ప్రభాతవార్త : అరోరా డీమ్డ్ యూనివర్సిటీ లా స్కూల్ విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున శాంతి ర్యాలీని నిర్వహించారు. అనంతరం దేశాభివృద్ధికి చిహ్నంగా క్యాంపస్‌లో మొక్కలు నాటారు. విద్యార్థులు నిర్వహించిన శాంతియుత ర్యాలీ ఐక్యత మరియు దేశభక్తి సందేశాన్ని చాటిచెప్పింది. అదేవిధంగా విద్యార్థులు భారత రాజ్యాంగం యొక్క భారీ చిత్రపటాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు డీన్‌లకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో అరోరా డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద వితంతువులకు చేయూత

**